క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో పలు కాలనీల్లో చెట్లు కొట్టే కార్యక్రమం ఉన్నందున ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. కలెక్టరేట్ ఏరియా, అలకాపురి కాలనీ, హైటెక్ కాలనీ, మహిళా ప్రాంగణం, రాంనగర్, ప్రకాశంబజార్, ఆర్టీసీ కాలనీ, శాంతీనగర్, జైల్‌ఖానా ఏరియా, హైదర్‌ఖాన్‌గూడ, బీటీఎస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో నల్లగొండలోని ఏకలవ్య పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల డైరెక్టర్ మారం శ్రీనివాస్‌రెడ్డి.. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వాణి ఉన్నారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని శనివారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు చిట్యాల తహసీల్దార్ జక్కర్తి శ్రీనువాసులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం (ఒకటో వార్డు)లోని సర్వే నంబర్ 360లోని ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో 1.04 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు ఇటీవల రెవెన్యూ అధికారులు గుర్తించారు. గుర్తించిన భూమిని సర్వే చేసి సదరు వ్యక్తులకు నోటీసులు జారీ చేశారు. సదరు భూమిని చిట్యాల మున్సిపాలిటీలో పట్టణ ప్రకృతి వనం నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ మండడి రామదుర్గారెడ్డికి తహసీల్దార్ అప్పగించారు.

రేపు విద్యుత్ ఉద్యోగుల సమావేశం

నకిరేకల్ : విద్యుత్ సిబ్బంది సమ్మెకు నోటీస్ ఇచ్చిన నేపథ్యంలో ఈనెల 3న మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులో గల శ్రీ లక్ష్మీగార్డెన్‌లో రాష్ట్ర జేఏసీ నాయకులతో ఉమ్మడి జిల్లా అవగాహన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశామని టీఎస్ఈఈయూ (ఐఎన్ టీయూసీ అనుబంధం) డివిజన్ అధ్యక్షుడు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నకిరేకల్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 17 నుంచి సమ్మె చేపట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలు వితరణ


బీరువా అందజేస్తున్న నర్సింహ దంపతులు

మునుగోడు: మునుగోడులోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు పాలకూరి నర్సింహగౌడ్ దంపతులు శనివారం ఉచితంగా బీరువాలను బహూకరించారు. దాదాపు రూ.30 వేల విలువ గల బీరువాలను తయారు చేయించి మునుగోడు-1 ఎంపీటీసీ బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్ చేతుల మీదుగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రంగమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపిక

శాలిగౌరారం : మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్‌స్కూల్‌కు చెందిన పూజిత, సౌమ్య, జాస్మిత, మణిరాజు, నందిని, రాధిక, చందన, హర్షవర్ధిని, రక్షిత, అక్షరతో కలిపి మొత్తం పది మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్)కు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపికైన వారికి ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.12 వేల చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యేవరకు (నాలుగేళ్లు) రూ.48వేలు అందించనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కోర్టు మాస్టర్లకు సన్మానం


సన్మానిస్తున్న జ్యుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): జిల్లా కోర్టులో పనిచేస్తూ హైకోర్టులో కోర్టు మాస్టర్ ఉద్యోగాలు సాధించిన స్రవంతి, మేర్సీరాణి, రూబెన్‌లను నల్లగొండ జ్యుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం.వీరబాబు, రమాదేవి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి రథోత్సవం


నల్లగొండలో విద్యుత్ దీపాల వెలుగుల నడుమ కొనసాగుతున్న రథోత్సవం


మర్రిగూడ: రథాన్ని లాగుతున్న గ్రామస్తులు

రామగిరి(నల్లగొండ): శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం నల్లగొండ పట్టణంలోని రామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండస్వామివారి రథాన్ని పట్టణ వీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కళా బృందాల డప్పు వాయిద్యాలు, మహిళలు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రథోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ యామ కవితాదయాకర్, ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాలరావు, ఈఓ జయరామయ్య, అభిమన్యు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యరగండ్లపల్లిలో..

మర్రిగూడ: మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో గల శ్రీరామలింగేశ్వరస్వామి రథోత్సవాన్ని శనివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా రథాన్ని లాగారు. అనంతరం స్వామివారికి కట్నకానుకలు


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. సమీపంలో గల అయ్యప్ప స్వామి మెట్ల నిర్మాణానికి వాస నర్సింహ రూ.లక్ష, కల్లెం రవికాంత్‌రెడ్డి రూ.51వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దంటు జ్యోతిజగదీశ్వర్, రాందాసు శ్రీనివాస్, ఉపసర్పంచ్ వనపర్తి యాదయ్య, జమ్ముల వెంకటేష్, ముత్యం రెడ్డి, సంతోష్‌కుమార్, హర్షీష్, చామకూరి అబ్బయ్య, తొడేటి నాగరాజు, నాగార్జున, ఆలయ అర్చకులు మంకెన హరిబాబుశర్మ, నగేష్‌శర్మ, మనీష్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.


కేతేపల్లి : రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బండపాలెంలో..

కేతేపల్లి: మండలంలోని బండపాలెంలో శనివారం సీతారామచంద్రస్వామి రథోత్సవ వేడుకను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి డప్పుచప్పుళ్లు, మేళతాళాల మధ్య ఊరేగించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ మారం మీనారెడ్డి, సర్పంచ్ వంగూరి జయమ్మ ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధిపథంలో తెలంగాణ

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపథంలో వేగంగా దూసుకెళ్తోందని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలో కరెంటు కోతలు విపరీతంగా ఉండేవని కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పల్లెలు పట్టణాల్లో 24 గంటలు నిర్విరామంగా విద్యుత్ అందుతుందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కంటి వెలుగు ద్వారా అందరికి ఉచితంగా పరీక్షలు చేసి కంటి అద్దాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీపై చేస్తున్న పుకార్లను తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సొంత స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.3లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు అనారోగ్యంతో బాధపడుతున్న దుప్పలపల్లి సర్పంచ్ వంటెపాక సుశీల భర్త పరశురాములను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.రవీందర్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, నాయకులు నాగేశ్వరరావు, ముత్తినేని శ్యామ్‌సుందర్, పంకజ్‌యాదవ్, కటికం సత్తయ్యగౌడ్, లక్ష్మయ్య, సుంకరి మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.


బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి తదితరులు


మాట్లాడుతున్న ఎంపీ లింగయ్యయాదవ్, చిత్రంలో జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం


నల్లగొండ రూరల్ : మాట్లాడుతున్న పీడీ సుభద్ర

నల్లగొండ రూరల్ : చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ పీడీ సుభద్ర అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని షేర్ బంగ్లా సెక్టార్ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిరుధాన్యాలతో చేసిన పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, శ్రీనివాస్, జ్యోతి, సరిత, సాబేర, కౌసర్ బేగం, ప్రమీలా పాల్గొన్నారు.

కేతేపల్లి : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కేతేపల్లి ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం, రక్తహీనతపై శనివారం మండలంలోని కొర్లపహాడ్ మోడల్ పాఠశాలలో గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల సంధ్య, మండల వైద్యాధికారి అర్చన, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ కళావతి, పాఠశాల ప్రిన్సిపాల్ సబిత, హెల్త్ సూపర్‌వైజర్లు కమల, దయామణి పాల్గొన్నారు.

మర్రిగూడ: చిరుధాన్యాలు తినడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మిర్యాల పద్మ, సర్పంచ్ మునగాల సుధాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని లెంకలపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి చిరుధాన్యాలతో కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు నందికొండ అలివేలు, కొండా మహేందర్, కార్యదర్శి మాలతి, ఎఫ్ఏ సల్వోజు యాదయ్య, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చండూరు: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ సుజాత డాక్టర్ రాజు , ఏఎన్ఎం మెహబూబీ, టీచర్స్ సునీత, కేదారి, మన్నెమ్మ, సునీత, విజయనిర్మల, జగదీశ్వరి, సునీత, అస్మాబేగం, ఆశా వర్కర్స్ వేదవతి, శివలక్ష్మి, పాల్గొన్నారు.

నాంపల్లి: మండలంలోని అడవితుమ్మపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో కిషోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించి రక్త నమూనాను సేకరించి శనివారం పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శశికళ, టీచర్ నాగమణి, ఏఎన్ఎం విజయ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

5న 'చలో ఢిల్లీ'

చిట్యాల : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనువాసులు కోరారు. చిట్యాలలో శనివారం జరిగిన సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా అదేరోజు చిట్యాలలో నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బాతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు అర్రూరి శ్రీను, వడ్డెపల్లి ఎల్లయ్య, ఏళ్ల మారయ్య, కడకంచి నర్సింహ్మ, చిలివేరు అంజయ్య, ఏనుగు వెంకట్‌రెడ్డి, పాల లక్ష్మయ్య, బాకి అండాలు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల): ఈనెల 5న సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, వల్లూరి శ్రీశైలం, అచ్చిన శ్రీనివాస్, వెంకటయ్య, కుక్కునూరు నగేష్, రబ్బాని, యాదగిరి ఉన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్ : ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పోరెళ్ల సునిత కోరారు. శనివారం మండలంలోని మునుకుంట్ల, ఈదులూరు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. రోజువారి కూలిని రూ.257 నుంచి రూ.272కు పెంచినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కె. రాంమోహన్, ఎఫ్ఏలు దాసరి యాదగిరి, ఎం వెంకన్న ఉన్నారు.

పని కొలతల ఆధారంగా కూలి చెల్లిస్తాం

మర్రిగూడ: ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల కొలతల ఆధారంగా కూలి డబ్బులు చెల్లిస్తామని మర్రిగూడ ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని లెంకలపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ నెల నుంచి కనీస వేతనం రూ.257 నుంచి రూ.272 వరకు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ గుంటుక వెంకటేశం, ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత


చిట్యాలలో ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేస్తున్న మెకానిక్ అసోసియేషన్ సభ్యులు


నార్కట్‌పల్లి : ఏనుగులదోరిలో లింగయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : పట్టణంలోని ముత్యాలమ్మగూడేనికి చెందిన మెకానిక్ బొడ్డుపల్లి నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో స్థానిక మెకానిక్ అసోసియేషన్ సభ్యులు సేకరించిన రూ.41,500లను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను శనివారం మృతుని కుమార్తె శ్రీలక్ష్మీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం వేణుకుమార్‌రెడ్డి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి బాసటగా..

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల లింగస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతనితో కలిసి చదువుకున్న బాల్యమిత్రులు సేకరించిన రూ.1.25లక్షలను శనివారం మృతుడి కుటుంబసభ్యులకు అందజేసి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల చంద్రశేఖర్, రూపని రితేష్, బాలగోని కృష్ణ, మేకల శ్రీహరి, రూపని సాగర్, సుంకరి క్రాంతి, ఏరుకొండ వెంకన్న, ఉయ్యాల సంధ్య, ముంతాజ్, అర్రూరి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగులదోరిలో..

నార్కట్‌పల్లి: మండలంలోని ఏనుగులదోరి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సముద్రాల లింగయ్య కుటుంబానికి ఆయన స్నేహితులు (టెన్త్ బ్యాచ్) శనివారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లింగయ్య స్నేహితులు పుల్లెంల శ్రీను, గడ్డం శివరాం, ప్రజ్ఞాపురం సైదులు, రంగయ్య, సామ మధుసూధన్‌రెడ్డి, కొమ్ము గిరి, జ్యోతి, ఉమ, శివారెడ్డి, యాదగిరి, రవి, రమేష్, బాబు, నర్సింహ, మల్లేష్ తదితరులు ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి


నకిరేకల్ : మాట్లాడుతున్న ఎంఈఓ నాగయ్య


మునుగోడులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ కృష్ణారెడ్డి తదితరులు

నకిరేకల్: పదో తరగతి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని నకిరేకల్ ఎంఈఓ నాగయ్య సూచించారు. స్థానిక ఏవీఎం కళాశాల ఆవరణలో పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో నియామకమైన నకిరేకల్, కేతేపల్లి మండలాల ఇన్విజిలేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కట్టంగూర్: ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు మండలకేంద్రంలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ మేక నాగయ్య తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో సాందీపని ఉన్నత పాఠశాలలో హాల్ టికెట్ నంబర్లు వేసే ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. మండలంలోని 10 జెడ్పీహెచ్ఎస్‌లు, కస్తూరిబా గాంధీ, గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన మొత్తం 363 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది, సాందీపని ఉన్నత పాఠశాలలో 163 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులంతా ఉదయం 8.30 గంటల సమయానికే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

నల్లగొండ టూటౌన్: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తూ జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడతారని ఎస్‌బీఐ రిటైర్డ్ ఉద్యోగి రామ్మోహన్‌రావు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన రామ్మోహన్‌రావు శనివారం నల్లగొండలోని అంధుల పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు ఒకరోజు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ద్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, దామోదర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, రామ్మోహన్‌రావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'శాలిగౌరారం'లో మూడు సెంటర్లు

శాలిగౌరారం: మండలంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 12 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్, కేజీబీవీలకు చెందిన 323 మంది విద్యార్థులు ఉండగా శాలిగౌరారంలో జెడ్పీహెచ్ఎస్‌లో 120మంది, గీతాంజలి ఉన్నత పాఠశాలలో 112మంది, మాధారంకలాన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 91మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్టు ఎంఈఓ నాగయ్య శనివారం వెల్లడించారు.

రెండు మండలాల్లో నాలుగు కేంద్రాలు

చండూరు : చండూరు, గట్టుప్పల మండలాల్లో పది పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. చండూరు మండల కేంద్రంలో మూడు, గట్టుప్పల మండల కేంద్రంలో ఒక పరీక్ష కేంద్రంలో మొత్తం 678 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల పర్యవేక్షణకు చీఫ్ సూపరింటెండెంట్‌లు నలుగురు, డిపార్ట్‌మెంట్ అధికారులు నలుగురు, ఇన్విజిటేటర్లు 31 మందిని నియమించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్‌ఐ నవీన్‌కుమార్ తెలిపారు. చండూరు తహసీల్దారు అర్చనా రెడ్డి శనివారం చండూరులోని పరీక్ష సెంటర్లను సందర్శించారు.

మునుగోడు: మునుగోడులో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం తహసీల్దార్ ఎం.కృష్ణారెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలోని సెయింట్ జోసఫ్, జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన సెంటర్లలో మండల వ్యాప్తంగా మొత్తం 365 మంది విద్యార్థులు పరీక్షలు రాయన్నారని పేర్కొన్నారు.

నిబంధనలు పాటించాలి

నార్కట్‌పల్లి: పదో తరగతి పరీక్షల నిర్వహణ విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పకుంటా పాటించాలని తహసీల్దార్ సైదులు కోరారు. శనివారం బ్రాహ్మణ వెల్లెంల, అమ్మనబోలు గ్రామాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. నార్కట్‌పల్లిలో జెడ్పీహెచ్ఎస్, ఎస్‌పీఆర్ పాఠశాల, శ్రీచైతన్య స్కూల్‌తోపాటు అమ్మనబోలు, బ్రాహ్మణ వెల్లెంల స్కూళ్లలో ఏర్పాటు చేసిన ఐదు కేంద్రాల్లో మొత్తం 650 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఆయన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తమల్, ఉపాధ్యాయులు మధనయ్య, స్వామి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలని పూజలు


పూజలో పాల్గొన్న డీఈఓ తదితరులు

నల్లగొండ: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ట్రస్మా ఆధ్వర్యంలో నల్లగొండలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో విజయీభవ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, ట్రస్మా నాయకులు కొలనుపాక రవికుమార్, ముక్కముల రామ్‌మోహన్, శ్యాంసుందర్‌రెడ్డి, పోలోజు నాగేందర్, జాన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలకు ఎదగాలి

నాంపల్లి: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్, పస్నూర్, ముష్టిపల్లి పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, తహసీల్దార్ చిలుకూరి లాల్‌బహదూర్, అంజయ్య విష్ణువర్ధన్, సర్దార్, జెల్లెల సైదులు, హెచ్ఎంలు సంజీవరావు, నక్క యుగేందర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

చండూరు(గట్టుప్పల): లయన్స్ క్లబ్ ఆఫ్ గట్టుప్పల్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెల్మకన్నె ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ గట్టుప్పల ప్రెసిడెంట్ కైలాసం, సెక్రటరీ జంగయ్య, జోనర్ లయన్ నాగరాజు, శ్రీరాములు, ఎంపీటీసీ మారయ్య, విద్యాకమిటీ చైర్మన్ రమేష్ ఉన్నారు.

కనగల్: మండలంలోని దోరెపల్లి ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్, వార్డు సభ్యురాలు నకిరేకంటి శోభనరేష్ ఆధ్వర్యంలో శనివారం మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి వెంకన్న, పాఠశాల హెచ్ఎం పెద్ది దామోదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నేడు శాలిగౌరారంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

శాలిగౌరారం: శాలిగౌరారంలో ఆదివారం జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభకు తరలివచ్చే కార్యకర్తలకు భోజనాలు పెట్టేందుకు మండలకేంద్రంలోని రెండు ఫంక్షన్ హాళ్లను సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను సిద్ధం చేశారు. ఈ సభకు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో టీపీసీసీ అధికార ప్రతినిధి నూక కిరణ్‌కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు నూక సత్తయ్యయాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండమీది రమేశ్, వల్లాల సర్పంచ్ షేక్ ఇంతియాజ్, శాలిగౌరారం ఎంపీటీసీ జోగు సైదమ్మలతో పాటు పలువురు వార్డుమెంబర్లు, యువజన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

కనగల్: కనగల్ మండల పరిధిలోని దర్వేశిపురం (పర్వతగిరి)లో గల శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయ సమీ పంలోని శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.

దర్వేశిపురం ఆలయ చైర్మన్‌గా అల్లుబెల్లి నర్సింహారెడ్డి



కనగల్: దర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ నూతన చైర్మన్‌గా దర్వేశిపురం గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీళ్లబావి గ్రామానికి చెందిన అల్లుబెల్లి నర్సింహారెడ్డిని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఖరారు చేశారు. అనంతరం ఆయనకు ఎమ్మెల్యే కంచర్ల శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఆలయ చైర్మన్‌గా తనను ఖరారు చేసిన ఎమ్మెల్యే కంచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 2న చైర్మన్‌గా పనిచేసిన నల్లబోతు యాదగిరి పదవికాలం ముగిసింది. త్వరలో వచ్చే నోటిఫికేషన్ అనంతరం నూతన చైర్మన్‌ను అధికారికంగా ప్రకటిస్తారని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీం పాష, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, ఉపసర్పంచ్ జినుకుంట్ల అంజయ్య, మాజీ చైర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, డాక్టర్ మేక ఉమారెడ్డి, అరెకంటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహిళా సాధికారతకు విద్యే సాధనం

నల్లగొండ రూరల్: మహిళా సాధికారితకు విద్యే ముఖ్య సాధనమని ఎన్‌జీ కాలేజి ప్రిన్సిపాల్ ఘనశ్యాం అన్నారు. శనివారం నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ బాలికల విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిబిరంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు దుర్గప్రసాద్, నాగుల వేణు, యాదయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

నకిరేకల్ : నకిరేకల్‌లోని 4వ వార్డు పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పట్టణ ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతి పత్రం అందజేశారు.

పంట నష్టం పరిశీలన

మర్రిగూడ: ఇటీవల కురిసిన వడగండ్ల వానకు అజ్జిలాపురం గ్రామంలో దెబ్బతిన్న పంటలను శనివారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి, దేవరకొండ ఏడీఏ వీరప్ప మాట్లాడుతూ నష్టపోయిన రైతుల వివరాలను సేకరించామన్నారు. కార్యక్రమంలో ఏఓ ఆవుల స్పందన, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బచ్చు రామకృష్ణ, సర్పంచ్ దండేట్కర్ అనసూయఅంజయ్య, రొక్కం మహిపాల్‌రెడ్డి, ఏఈఓ పావని, మాజీ సర్పంచ్ మెగావత్ లాలునాయక్, మెగావత్ చందునాయక్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

కేతేపల్లి: యాసంగి వరికోతలు ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు.